BHARATH SAMACHAR DIGITAL

27, ఏప్రిల్ 2026, సోమవారం | భారత్ సమాచార్

# గుట్టయ్య గౌడ్‌ను పరామర్శించిన మధుసూదన్ రెడ్డి



**భారత్ సమాచార్.నెట్, మహబూబాబాద్:** నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కోఆర్డినేటర్, మాజీ ఎంపీటీసీ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ ఇటీవల అస్వస్థతకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం జిల్లా ఇంచార్జ్ కిసాన్ కాంగ్రెస్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఆదివారం గుట్టయ్య గౌడ్ స్వగృహానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయన గుట్టయ్య గౌడ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఆయన త్వరగా కోలుకుని, మునుపటిలాగే ఉత్సాహంగా ప్రజా సేవలో నిమగ్నం కావాలని మధుసూదన్ రెడ్డి ఆకాంక్షించారు.